


# సత్యవాక్యం

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

**NOVEMBER - 2011**

సంవత్సర చందా రూ. 50/-

# సంక్షిప్త వార్తలు

2011 అక్టోబరు 5,6,7తేదీలలో సింగంపల్లి స్కిన్నర్ గార్డెన్‌లో యూత్‌రేలీ నిర్వహించబడెను.రాష్ట్రవ్యాప్తముగా అనేకమంది యువతీ యువకులు దానిలో పాల్గొనిరి. అందు వంశీ భూషణం(చీరాల), జ్ఞాన సుధీర్(కాకినాడ), యస్.లాజరస్(సికింద్రబాదు). గార్లు వాక్యపరిచర్యచేసిరి. 7వ తేదీన స్కిన్నర్ గార్డెన్ బైబిల్ స్కూలు పట్ట ప్రదానోత్సవ కార్యక్రమములో జాషువా గూటం గారు సతీసమేతముగా పాల్గొని వాక్యపరిచర్యచేసిరి. స్కూలులో ఉత్తీర్ణులైన విద్యార్థి,విద్యార్థినీలకు పట్టములను, సువార్త పుస్తకములను జాషువా,కబితా గూటం గార్ల చేతుల మీదుగా అందజేయబడెను. V.V.B.S.మరియు S.G.B.S. డైరక్టర్ గారు యమ్.సామ్యేలు రాజుగారు ఈ సంస్థల ద్వారా దేవునికి గొప్ప పరిచర్య చేయుచున్నారు. జాన్‌డీన్‌గారు ఈ సంస్థలకు డీన్‌గాను,విజయకుమార్ గారు ప్రిన్సిపాల్ గాను చక్కటి సేవలందించుచున్నారు. స్కిన్నర్ గార్డెన్ బైబిల్ స్కూలులో పురుషులకు 2సంవత్సరములును,స్త్రీలకు ఒక్కసంవత్సరమును తర్ఫీతు ఇయ్యబడుచున్నది.

2011 అక్టోబరు 21వ తేదీన రామచంద్రపురం కుమ్మరవీధిలో యున్న **క్రీస్తుసంఘము** తమ వార్షికోత్సవ కూటమును ఘనముగా నిర్వహించిరి.అక్కడ సంఘము స్థాపించబడి మూడు దశాబ్ధములైననువారు ఒక శాశ్వత ఆలయమును నిర్మించుకొని 11సంవత్సరములైనది.ఆసందర్భముగా జరిగినసభలో జాషువా గూటంగారు చక్కటి దైవసందేశమునిచ్చిరి. 11సంవత్సరములలో వారి బిల్డింగ్ సరిపోవడం లేనందున అక్కడ స్థానిక సంఘము దానిని మరికొంత పెంచి విశాలపరచిరి.కుమ్మరివీధిలో యున్న సంఘమునకు సోదరులు యన్.ప్రసాద్‌గారు పరిచర్య చేయుచున్నారు.మరియు వారు నర్సాపుర్ పేటలో కూడ పరిచర్య చేస్తు మూడు దినములు సువార్త కూటములు నిర్వహించిరి. 22వ తేదీ రాత్రి రిక్కీ గూటం గారు అక్కడ వాక్యమును బోధించిరి.

2011 నవంబరు 1 నుండి 4 వ తేదీ వరకు కాకినాడ **సత్యవాణి** క్రీస్తుసంఘ ఆవరణములో బైబిలు లెక్చర్‌షిప్ ఘనముగా జరిగినది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రములనుండి, న్యూఢిల్లీ నుండి సోదర సోదరీలు తండోప తండములుగా వచ్చి దేవుని వాక్యాను సారమైన 24గంభీర ఉపన్యాసములను వినగల్గిరి.సోదరులు లూయిస్‌రష్ మోర్, రోజర్ రైట్, వినయ్ దేవిడ్(న్యూఢిల్లీ), ఆర్.సి.హెచ్.సద్గుణరావ్(శ్రీకాకుళం), డి.చిరంజీవి(బండార్లంక) గార్లు గంభీరమైన ఉపన్యాసములను అందిచిరి. ప్రతి రోజు

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 32 | నవంబరు - 2011 | సంచిక -4


## పరిచారకులు, వారి అర్హత విధులు

(Deacons, Their Qualifications and Obligations)

పరిచారకులు అనుపదము Dia konos అను గ్రీకు పదమునుండి ఉద్భవించినది. అనగా పరిచర్య లేక సేవ చేయువారని అర్థము. యేసుక్రీస్తు, అపోస్తలులు కూడ పరిచర్య చేయువారు లేక సేవ చేయువారని క్రొత్తనిబంధనలో తెలియజేయబడినది. సువార్తికులు కూడ పరిచారకులే. క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యులు, ప్రభుత్వ న్యాయాధిపతులు, చివరకు సాతాను సేవకులు కూడ పరిచారకులని పిలువబడినది. ఏదైనా ఒక పనిని జరిగించుటకొరకు ప్రత్యేకముగా నియమింపబడినవారిని పరిచారకులు అనే పదము సూచించుచున్నది.

క్రొత్తనిబంధన సంఘములో కొందరు పురుషులు అధికారయుక్తముగా సేవచేయుటకు, కొన్ని ప్రత్యేక పనులు చేయుటకు నియమింపబడిరి. అందు వలన వారు పరిచారకులని పిలువ బడినది, వారు కొన్ని విధులను నిర్వర్తించ వలసిన వారని అపొ.కా. 6:3లో పేతురు

చెప్పిన దానిని బట్టి మనం గమనించుకోగలము. "కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచి పేరుపొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి; మేము వారిని ఈ పనికి నియమింతుము". ఫిలిప్పీ 1:1లో "ఫిలిప్పీలో యున్న క్రీస్తు యేసునందలి సకల పరిశుద్ధులకును, అధ్యక్షులకును, పరిచారకులకును... " అని వ్రాయబడి యున్నది. అందువలన పరిశుద్ధులలో నుండి (సభ్యులనుండి)యు, పెద్దల నుండియు వేరుగా యున్న పరిచారకులను గూర్చి చదువుతాము. వీరు పెద్దలకంటే దిగువ స్థాయిలో యున్నవారు.

పరిచారకుల యొక్క విధులను గూర్చి తెలిసికొనక ముందు వారి అర్హతలను గూర్చి పౌలు చెప్పినది తెలిసికొందము:

"ఆలాగుననే పరిచారకులు మాన్యులైయుండి ద్విమనస్కులును మిగుల మద్యపానాసక్తులును దుర్లాభమునపేక్షించువారునై యుండక విశ్వాస మర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారైయుండవలెను. మరియు వారు మొదట పరీక్షింపబడవలెను; తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండ వచ్చును. అటువలె పరిచర్య చేయు స్త్రీలును మాన్యులై కొండెము చెప్పని వారును మితానుభవము గలవారును అన్ని విషయములలో నమ్మకము గలవారునై యుండవలెను. పరిచారకులు ఏక పత్నీ పురుషులును తమ పిల్లలను తమ యింటిని బాగుగా ఏలువారునై యుండవలెను. పరిచారకులై యుండి ఆ పనిని బాగుగా నెరవేర్చినవారు మంచి పదవిని సంపాదించుకొని క్రీస్తుయేసునందలి విశ్వాసమందు బహుధైర్యము గలవారగుదురు" (1 తిమోతి 3:8,13).

పెద్దల అర్హతలవలె పరిచారకుల అర్హతలు అంత సవిస్తరమైనవి కావు. అయినను పరిచారకుల పని ప్రాముఖ్యమైనదని చూపించుటకవి సరిపడినవి. అటువలె పరిచారకులును కొన్ని ప్రాముఖ్య అర్హతలు కలిగియుండాలి :

**మాన్యులైయుండాలి :**

వారు నిదానించువారై యుండాలి. పసిపిల్లలతత్వము కలిగియుండరాదు, అటుయిటు తూల కూడదు, సమతూకముగా యుండాలి.

**ద్విమనుస్కులు కాకూడదు :**

వారు రెండు నాలుకలు గలవారు కాకూడదు, సత్యవంతులై యుండాలి, నమ్మదగిన వారై యుండాలి.

**మద్యపాన సక్తులు కాకూడదు :**

పౌలు కాలములో కాచిన నీళ్ల వలన అందలి సూక్ష్మ జీవులు నాశన

మవునని వారికి తెలియదు. అందువలన అరోగ్యము నిమిత్తము బహు తక్కువగా వారు నీరు త్రాగేవారు. అయితే ద్రాక్షార సమును ప్రజలు ఎక్కువ త్రాగే వారు గనుక అపొస్తలుడు అధిక మద్యమును సేవించరాదని చెప్పవలసి వచ్చినది.

**విశ్వాస మర్మమును పవిత్రమైన మన స్సాక్షితో గైకొనాలి :**

పరిచారకులు ఉపదేశించాలని చెప్పబడలేదు గాని పరిచారకులనేకులుక ఉపదేశకులు. వారు యితరులకు దేవుని వాక్యమును ఉపదేశించినా లేకపోయినా వారు దానిని బాగుగా గ్రహించిన వారై యుండాలి.

**ఏకపత్నీ పురుషుడు :**

పెద్దలవలె పరిచారకులు కూడ ఒకే ఒక్క భార్యను కలిగియుండాలి. ప్రతి పురుషుడు తన స్వంత భార్యను కలిగి యుండాలనేది ఆది నుండి యున్న దేవుని సంకల్పము. కొంతకాలము మట్టుకు దేవుడు బహు భార్యాతత్వమును సహిం చినను, ఆది నుండియు అది దేవుని సంకల్పము కాదు.

**తమ యింటిని బాగుగా ఏలువారై యుండాలి :**

ఎవడైనను తన యింటి వారిని స్వాధీనములో యుంచుకొనని యెడల అట్టివాడు సంఘమును కూడ స్వాధీ నములో యుంచలేడు. పౌలు ద్వారా దేవుడు యిచ్చిన అర్హతలనే గాక, పరిశు ద్ధాత్ముడు మరి మూడు అర్హతలను గూర్చి పేతురు ద్వారా తెలియజేసాడు.

**మంచి పేరుపొందిన వాడు, అనింద్యుడు :**

పేతురు, పౌలు చెప్పిన ఈ రెండు లక్షణములు ఒకే అర్హతను సూచించును. ఒకడు అనింద్యుడైతే, అతడు మంచి పేరుపొందినవాడు అతడు మంచి పేరు పొందితే అనింద్యుడు.

**ఆత్మతో నిండు కొనినవాడు :**

క్రొత్త నిబంధన కాలములో అపొస్తలులవలె మనము ఈనాడు పరిశు ద్ధాత్మ బాప్తిస్మమును పొందము. బైబిలు ను బాగుగా పఠించి దాని బోధనలనను సరించు వారు పరిశుద్ధాత్మా పరిమాణము ను హెచ్చుగా పొందుదురు. అందు వలన పరిచారకులు క్రీస్తును అనుకరించువారై యుండాలి. వాక్యములో చెప్పబడినట్లు మాదిరి గల జీవితం కలిగియుండాలి.

**జ్ఞానముతో నిండుకొనినవారు :**

సంఘాభివృద్ధి విషయమైన పనిని ఎవరుబడితే వారు చేయలేరు. ఆ పని విషయమై ఏర్పరచబడినవారు దానిని జరిగించుటకు తగిన జ్ఞానముగల వారై యుండాలి.

పరిచారకులు చేయవలసిన పని యేమిటి ? వారు పరిచర్య చేయువారని యిదివరకే గమనించాము. పరిచారకులు సేవచేయాలి. అయితే పరిచారకులు చేసే

ప్రత్యేకమైన సేవ ఏమైనా యున్నదా? పరిచర్య చేయుటకు మీలో కొందరిని ఏర్పరచుకొనుడి యని పేతురు చెప్పి వారిని మేము ఈ పనికి నియమింతుము అని చెప్పాడు. అంటే వారికి పనిని నిర్వర్తించే సామర్థ్యముండాలి అని యర్థము. అందువలననే పేతురు వారు జ్ఞానము గలవారై యుండాలి అని చెప్పాడు. కొన్ని సందర్భాల్లో సామర్థ్యము గల వారి చేతుల్లో సంఘం కృషియుంటే అది అభివృద్ధి చెందుతాది.

మొదటిగా పరిచారకులు సంఘము యొక్క భౌతికావసరమును తీర్చువారై యుండాలి, సంఘములో భౌతికావసరములు గల వారిని పరిచారకులు గమనించుకోవాలి. పెద్దలు బోధకులుగాక పరిచారకులు ఈ పనిని జరిగించాలి. ప్రజలు తరుచు బోధకుని దగ్గరకు తమ ఆర్థిక అవుసరముల కొరకు వెళ్తారు. వారు దేవుని వాక్యాన్ని బోధిస్తారు గనుక సులువుగా స్పందిస్తారనే ఆశతో బోధకుని దగ్గరకు వెళ్తారు. అయితే బోధకుడు రోగులను దర్శించుట, సంఘపు నానా పనులను చూచుకొనుట వగయిరా తన మీద వేసికొనకుండా ఆ పనిని పరిచారకులు జరిగించేలాగున చూచుకోవాలి.

పరిచారకులకు వ్యక్తి గతముగా కొన్ని విధులను అప్పగించాలి. స్థానికంగా ధర్మము (Benevolenee) జరిగించుటకు ఒకనికి బాధ్యత అప్పగించు వచ్చును. మరికొంతమందికి చందా లెక్కపెట్టి దాని రికార్డును భద్రముచేయు బాధ్యతలు అప్పగించ వచ్చును. ఈ బాధ్యతలన్నియు పెద్దలచే వారికి అప్పగింపబడవలెను.

కొన్ని సార్లు పరిచారకులకు అప్పగింపబడిన బాధ్యతలు వారి నుండి మార్చబడవచ్చును. కొన్నిక సందర్భాల్లో పరిచారకులకు తమ విధులేమిటో తెలియదు. ఆరాధనలో రొట్టె ద్రాక్షారసములు పంచి యిచ్చుటే వారిపని యని కొందరు తలస్తారు. గాని పెద్దలు పరిచారకులకు తమకు అప్పగింపబడిన బాధ్యతలను గూర్చి ముందుగానే వివరించాలి. సంఘము యొక్క బడ్జెట్‌ను కూడ కొన్ని సందర్భాల్లో పెద్దలు పరిచారకులను అడుగవచ్చును. అది తయారు చేసిన తరువాత అవుసరమైన మార్పులు, చేర్పులు పెద్దలే చేస్తారు.

పరిచారకులను తమ బాధ్యతను నుండి తప్పించుట అవుసరమని పెద్దలకు తోచితే వారు ఆ పనిని చేయవచ్చును. ఫలానా పరిచారకుడు సమస్యలు సృష్టించుచున్నాడని, భేదాభిప్రాయములు కల్పించుచున్నాడని పెద్దలకు తోచితే వారతనిని పరిచారకుని పని నుండి

తొలగించ వచ్చును.

పెద్దలు సంఘము యొక్క ఆత్మీయావసరములను గూర్చి యోచించువారైతే, పరిచారకులు భౌతికావసరములను గూర్చి యోచించువారై యుందురు. అట్లయినప్పుడు బోధకుడు తన ప్రసంగ పాఠములను తయారు చేసికొనుటకు సమయము వెచ్చించ గలడు. తనపనిలో చురుకుగా యుండి ప్రయోజన కారుడగును.

దేవుని సంకల్పము ఎల్లవేళలా సరియైనదేయని జ్ఞాపకముంచుకొందము. దానిని మనం అనుసరించాలని ఆయన కోరును. దానినవలంబిచాలని ఆయన కోరును. నీవు దేవుని సంకల్పాన్ని అనుసరించకపోతే, నేటి నుండే దానిని ఆచరణలో పెట్టు, దేవుని విధానం ఎంత శ్రేష్టమైనదో నీవే తెలిసికొంటావు.

## లోతు భార్యను జ్ఞాపకము చేసికొనుడి (లూకా 17:32)

అబ్రహాము శారాను, అతని తమ్ముని కుమారుడైన లోతును వెంట బెట్టుకొని కల్దీయుల ఊరను పట్టణము నుండి కనానులో నివసించుటకు బయలు దేరెను. యొర్దాను మైదానమందలి సొదొమ ప్రాంతమును లోతు యేర్పాటు చేసికొని అచ్చట తన గుడారమును వేసికొనెను. సొదొమ మనుష్యులు దుష్టులును, యెహోవా దృష్టికి బహుపాపులునై యుండిరి (ఆది.కా. 13:13). లోతు భార్య బహుశ ఊరు పట్టణస్థురాలై యుండవచ్చు. అందు చేతనే అబ్రహాము తన కుటుంబముతో ఊరు పట్టణమును విడిచిపెట్టినపుడు వారిని వెంబడించలేదు.

సొదొమ గొమొఱ్ఱాల యొక్క పాపము దేవుని దృష్టిలో బహు ఘోరమైనది గా యున్నందున దేవుడు వాటిని నాశనము చేయనిశ్చయించెను. ఆనాశనము నుండి లోతును, అతని కుటుంబమును రక్షించుట కొరకై యిద్దరు దేవదూతలను దేవుడు పంపెను. ఆ దూతలు లోతును త్వరపెట్టి. ఈ ఊరి దోషశిక్షలో నశించిపోకుండ నీ భార్యను, నీ యిద్దరు కుమార్తెలను తీసికొనిరమ్మని చెప్పిరి. అతడు ఆలస్యము చేసెను. అప్పుడు అతని మీద యెహోవా కనికరపడుట వలన ఆ మను ష్యులు అతని చేతిని, అతని భార్యచేతిని, అతని యిద్దరు కుమార్తెల చేతులను పట్టుకొని వెలుపలికి తీసికొని వచ్చి ఆ ఊరి బయటనుంచిరి. వారు ఊరి బయటకు వచ్చిన తరువాత ఆయన నీ ప్రాణమును దక్కించు కొనునట్లు

పారిపొమ్ము, నీ వెనుకకు చూడకుము అని ఆయన చెప్పిన తరువాత, లోతు భార్య వెనుక నుండి తిరిగి చూచి ఉప్పు స్తంభమాయెను (ఆది.కా. 19:15-7.26).

**అవిధేయత యొక్క ఫలితము :**

లోతును అతని యిద్దరు కుమార్తెలును దేవుని ఆజ్ఞలకు విధేయులగుటచే సొదొమగొమొఱ్ఱాల యొక్క నాశనము నుండి తప్పింపబడిరి . లోతు భార్య యొక్క అవిధేయత వలన ఆమె ఉప్పుస్తంభమయ్యెను.

దేవుని ఆజ్ఞలలో జీవముగలదు. ఆహరోను కుమారులైన నాదాబు, అబీహులు యెహోవా తమకు ఆజ్ఞాపింపని అన్యాగ్నిని ఆయన సన్నిధికి తీసుకురాగా, యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను. (లేవీ 10:1-2). యెరికోపట్టణములోని శపితమైన వస్తువులను ఆశించి వాటిని తీసికొనుట ద్వారా దేవుని ఆజ్ఞకు అవిధేయులగుచే యెహోవా ఆకానును అతని యింటి వారందరిని నాశనము చేసెను (యెహోషువ 7 వ అధ్యాయము). ఇశ్రాయేలీయులకు మొదటి రాజైన సౌలు అమాలేకీయులను సర్వనాశనము చేయుమనిన దేవుని ఆజ్ఞకు అవిధేయుడయ్యెను (1 సమూయేలు 15అధ్యాయము). దేవుని ఆజ్ఞకు అవిధేయులైన వారి యొక్క నాశనమును గూర్చి మనము చాల ఉదాహరణలు చూడగలము. దేవుని ఆజ్ఞలకు అవిధేయులమగునపుడు మనము పాపము చేసిన వారమగుదుము (1 యోహాను 3:4).

**పాపము జీవము, మరణము :**

దేవుని యొక్క ఆజ్ఞలో జీవమున్నది. దేవుడు యిట్లు చెప్పుచున్నాడు. నా జీవము తోడు దుర్మార్గుడు మరణము నొందుట వలన నాకు సంతోము లేదు; దుర్మార్గుడు తన దుర్మార్గత నుండి మరలి బ్రతుకుట వలన నాకు సంతోషము కలుగును (యెహెజ్కేలు 33:11). మనము బ్రతుకు నిమిత్తము ఆయన తన అద్వితీయ కుమారుడైన యేసును ఈ లోకములోనికి పంపెను. యేసు తన శిష్యుల ఈవిధంగ అజ్ఞాపించెను." మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28: 19,20) (క్రొత్తనిబంధన గ్రంధములో వ్రాయబడిన యేసు ప్రభువు యొక్క ఆజ్ఞలంన్నిటిని మనము గైకొననిచో

మనము నాశనమగుదుము.

నోవహు కాలములోని లోకమంతయు నీటివలన మునిగి నశించెను అయితే యిప్పుడున్ని భూమియు, ఆకాశమును భక్తిహీనుల తీర్పును, నాశనము జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువచేయబడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడి యున్నవి (2 పేతురు 3:6-7). దేవుని ఆజ్ఞకు మనము విధేయులమైనపుడు నాశనము నుండి తప్పింపబడుదుము. లోతును అతని యిద్దరు కుమార్తెలును వెనుకకు తిరిగి చూడకుండినందున సొగొను, గొమొఱ్ఱాల యొక్క నాశనము నుండి రక్షింపబడిరి. ఈ లోక భోగములనుండి మనము పారిపోవలెను గాని వెనుకకు తిరిగి చూడకూడదు.

దేవుడైన యెహోవా అబ్రాహామును తన దేశము నుండియు, బంధువుల యొద్దనుండియు, తన తండ్రి యింటినుండియు పిలిచి కనాను దేశమును యిచ్చెను. అతడు యెప్పుడును వెనుక తిరిగి చూడలేదు "వారు యేదేశము నుండి వచ్చిరో ఆ దేశమును జ్ఞాపకముంచుకొనిన యెడల మరల వెళ్లుటకు వీలుకలిగి యుండునని హెబ్రీగ్రంథకర్త అనుచున్నాడు (హెబ్రీ 11:15).

అబ్రహాము యింటి పెద్దదాసుడైన ఎలియెజరు, "ఈ దేశమునకు నా వెంట వచ్చుటకు ఆ స్త్రీ యిష్టపడని యెడల నీవు బయలుదేరి వచ్చిన ఆదేశమునకు నీకుమారుని తీసికొని పోవలెనా" అని అబ్రహామును అడిగెను. అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకునకు భార్యను తీసికొని వచ్చు విషయములో తన దాసునితో నాకుమారుని అచ్చటికి తీసికొని పోకూడదు అని చెప్పెను (ఆది.కా. 24:5-6).

మోషే నాయకత్వము ద్వారా యెహోవా దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాసత్వమునుండి విడిపించెను. వారి అవిధేయత వలనను, సణుగుల వలనను నలుబది సంవత్సరములు ఇశ్రాయేలీయులను అరణ్యములో నడిపిరి. వీరు ఐగుప్తులో మేము ఉచితముగా తినిన చేపలును, కీరకాయలును, దోసకాయలను, కూరాకులును, ఉల్లిపాయలును, తెల్లగడ్డలను జ్ఞాపకమునకు వచ్చుచున్నవి (సంఖ్యా 11:5; నిర్గమ 16:3, సంఖ్యా 14:4). ఆరు అక్షల మందిలో యెహోషువ, కాలేబు మాత్రమే వాగ్దాన దేశములో ప్రవేశించగల్గిరి మిగిలిన వారంతా వారి అవిధేయతను బట్టి వెనుతిరిగి చూచుటను బట్టి అరణ్యములో నశింపజేయబడిరి.

**వెనుకతట్టు తిరిగి చూడవద్దు :**

నాగటి మీద చెయ్యిపెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని యేసు చెప్పెను (లూకా 9:62). అపొస్తలుడైన పౌలు ఫిలిప్పియిలో నున్న క్రైస్తవులకు ఈ విధంగ

చెప్పుచున్నాడు " సహోదరులారా! నేనిది వరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను అయితే ఒకటి చేయుచున్నాను. వెనుక ఉన్నది మరచి ముందున్న వాటి కొరకై వేగిర పడుచు, క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమా నము పొందవలెనని గురి యొద్దకే పరుగెత్తు చున్నాను. (ఫిలిప్పి 3:13). వారు ప్రభువును రక్షకుడు నైన యేసుక్రీస్తు విషయమైన అనుభవజ్ఞానముచేత ఈ లోక మాలిన్యములను తప్పించుకొనిన తరువాత మరల వాటిలో చిక్కుబడి, వాటిచేత జయింపబడిన యెడల, వారి కడవరి స్థితి మొదటి స్థితి కంటె మరి చెడ్డదగును. వారు నీతి మార్గమును అనుభవ పూర్వకముగ తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞనుండి తొలగిపోవుట కంటె, ఆమార్గము అనుభవ పూర్వకముగ వారికి తెలియక యుండుటయే వారికి మేలు. కుక్క తన వాంతికి తిరిగినట్లును, కడుగబడిన పంది బురదలో దొర్లుటకు మళ్లినట్లును అను నిజమైన సామెత చొప్పున వీరికి సంభవించెను (2 పేతురు2:20-22).దేమా యిహలోకమును స్నేహించి నన్ను విడిచి థెస్సలోనికకు వెళ్లెను (2 తిమోతి 4:10).

లోతు, అతని కుటుంబమున కీయబడిన షరతుల మీదనే మన రక్షణ కూడ అధారపడి యున్నది కనుక మనము యేసమయములోనైనను వాటి నుండి తప్పిపోకుండునట్లు మనము వినిన విషయములన్నిటిని హృదయ పూర్వకముగా ఆచరింప బద్ధులమైయున్నాము. వాటి నుండి ఎన్నడును మనము జారిపోకుండునట్లు జాగ్రత్త వహింపవలెను. దేవ దూతల ద్వారా చెప్పబడిన మాటలన్నియు ధృడమైన యెడల ప్రతి పొరబాటునకు, అవిధేయతకు తగిన బహుమానము పొందవలసి వచ్చును. మన ప్రభువు ద్వారా చెప్పబడిన మాటలన్నియు వినిన వారు చెప్పిన మాటలను నిర్లక్ష్యము చేసిన యెడల ఇంత గొప్ప రక్షణను మనము మెట్లు తప్పించుకొనగలము? మనము రక్షింపబడవలెననిన దేవుని యొక్క ఆజ్ఞలకు మనము నిరంతరము విధేయులమగుచు లోతు భార్యవలె వెనుకను తిరిగిచూడవదు. నాయెదుట నీతివంతుడైనవాడు విశ్వాసమూలము గా జీవించును గాని అతడు వెనుకతీసిన యెడల అతని యందు నా ఆత్మకు సంతోషముండదు. అయితే మనము నశించుటకు వెనుకతీయు వారము కాము గాని ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగిన వారమై యున్నము. (హెబ్రీ 10:38 -39).

– కబిత గూటం

## మనమందరము పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుదుమా ?

**(Do we receive the Baptism of the Holy Spirit ?)**

ప్రభువునందు నమ్మికొన్న వారందరు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుదురని / పొందవలెనని అనేకులు భావిస్తారు. దానిని పొందిన తరువాత అపొస్తలులవలె అద్భుతములు చేయడానికి వారు శక్తి పొందుదురని వారనుకొంటారు. అపొ. కా. 1:15లో 120 మంది విశ్వాసులు, అపొ.కా 2:1-4లో 12 మంది అపొస్తలులు పరిశుద్ధాత్మను పొందారు గనుక వారి వలె నేడును మనము పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుదుమని వారు నమ్ము తారు; ఇతరులను నమ్మిస్తారు. గనుక దయచేసి దిగువ ప్రశ్న జవాబులను గమనించండి:

**ప్రభువు ఆదరణకర్తను ఎవరికి వాగ్దానము చేసారు ?.**

**జవాబు :** అపొస్తలులకు యేసు ఇట్లు చెప్పారు : "తండ్రి యొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణ కర్త అనగా తండ్రి యొద్ద నుండి బయలు దేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును. వారు మొదటి నుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు" (యోహాను 15:26-27). మరల ఆయన పరమునకు ఆరోహణము కాకమునుపు యేసు అపొస్తలులతో. "ఇదిగో నాతండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను; మీరు పై నుండి శక్తిపొందు వరకు పట్టణములో నిలిచి యుండుడని" చెప్పెను (లూకా 24 :49). అపొ.కా. 1:8 ని కూడ చదువండి.

**అపొ.కా. 1వ అధ్యాయములోని 120 మంది పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందిరా ?**

**జవాబు :** అపొ.కార్యముల గ్రంథములో మొదటి రెండు అధ్యాయములను చదువుచుండగా, అపొస్తలులే కేంద్రబిందువుగా మనకు కనబడుదురు. మనచేతిలో యున్న బైబిలు ఆదిలో అధ్యాయములుగను, వచనములుగను విభజింపబడలేదు. యూదాస్థానమును భర్తీచేయుటకు ఎంపిక చేయబడిన మత్తీయను గూర్చి చెబుతు అపొ.కా. 1:26 ఇట్లనుచున్నది" "అంతటవారు వీరిని గూర్చి చీట్లు వేయగా మత్తీయ పేరట చీటి వచ్చెను గనుక అతడు పదునొకండుమంది అపొస్తలులతో కూడ లెక్కింపబడెను. పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూడియుండిరి... అందరు పరిశుద్ధాత్మతో నింపబడినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి

అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి (అ.పొ.కా. 2:1-4).

ఈసందర్భమును చూచి వారి. మాటలను వినినవారందరు మిక్కిలి కలవరపడిరి. "ఇదిగో మాటలాడుచున్న వీరందరు గలిలయులుకారా? యని విస్మయమొందిరి (7వ). అక్కడ కూడి యున్న 120 మంది కూడ గలిలయులు కారు. గాని అపొస్తలు లందరు గలిలయులే. వారికే పరిశుద్ధాత్మ వాగ్దానము చేయబడెను. ఆ12 మందే పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి. అందు వలననే "పేతురు ఆ పదునొకరితో కూడ లేచి బిగ్గరగా" వారికి మొట్ట మొదటి సువార్త ప్రసంగము చేసెను (14వ).

**అపొ.కా. 2:38లో వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ అను వరము, పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒక్కటేకాదా ?**

**జవాబు :** కాదు, అది " దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మ" (అపొ.కా. 5:32). లేఖనార్థమైన బాప్తిస్మము పొందిన ప్రతి వానికి అనుగ్రహించబడిన వరము పరిశుద్ధాత్మ. ఆయాత్మ ద్వారా అతడు పరిశుద్ధాత్మ ఫలములను కనబరచును (గలతీ 5:22).

పెంతెకొస్తుదినమున విశ్వాసు లందరు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందిరని, తత్ఫలితముగా వారు అద్భుతములు చేయగలిగిరని కొందరు చెబు తారు. అట్లయితే అపొ.కా. 6:3-6లో అపొస్తలుల ఏడుగురు శిష్యులపై చేతులుంచి అద్భుతశక్తినివారు పొందునట్లు ఏలచేయ వలసి వచ్చినది ?

**జవాబు :** నిజానికి అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొంది యుండిరి. మిగతావారందరు నీటిలో బాప్తిస్మమును, పాపక్షమాపణను, మరియు తమలో నివసించు పరిశుద్ధాత్మ వరమును పొంది యుండిరి. అందు వలన అపొస్తలులు మాత్రమే అద్భుతములు చేసేశక్తిని కలిగి యుండిరి. అపొ.కా. 1:15లో యున్న 120 మందిగాని, పెంతెకొస్తునాడున్న 3000 మందిగాని (2:41). పరిశుద్ధాత్మబాప్తిస్మమును పొంది యుండలేదు.

అయినను అపొ.కా. 6:1-8లో అపొస్తలులు పరిచర్య నిమిత్తము మంచి పేరు పొందిన, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని యున్న ఏడుగురు మనుష్యులను ఏర్పరచిరి. అపొ.కా. 2:38లో వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ వరమును ఈ మనుష్యులు అప్పటికే పొంది యుండిరనునది విశదమే. అది అనాద్భుత పరిశుద్ధాత్మ వరము, గాని వారు అద్భుతశక్తి యేమీ పొందలేదు. అయితే వీరు ప్రత్యేకింపబడినప్పుడు అపొస్తలులు వారి మీద తమ చేతులుం

చగా అద్భుతములు చేయుశక్తిని పొంది యుండిరి. (అపొ.కా 6:8; 8:5-6).

**క్రీస్తునందలి విశ్వాసులు నేడు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుదురా ?**

**జవాబు :** లేదు, ఏలయనగా ఆప్రత్యేక బాప్తిస్మము అపొస్తలులకు మాత్రమే వాగ్దానము చేయబడెను. వారికే ఇయ్యబడెను. మరియు అన్యజనాంగము లో నుండి వచ్చిన కొర్నేలీ యింటివారికి ని అది అనుగ్రహించబడెను (అపొ.కా 10). ఈ రెండుసందర్భములు తప్ప పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన వారి మరియే సందర్భము లేఖనములలో మనకు కనబడదు. అపొస్తలులుతాము ఏర్పరచుకొనిన వారిమీద చేతులుంచి పరిశుద్ధాత్మ ద్వారా అద్భుతములు చేసేశక్తిని వారికి యిచ్చే వారు గాని యిలాగపొందిన వారు ఆశక్తిని ఇంకొకరికి అనుగ్రహించుటకు వారికి శక్తిలేదు. (అపొ.కా. 6:6; 8:14-17). "ప్రజల మధ్య అనేకమైన సూచక క్రియలును మహత్కార్యములును అపొస్తలుల చేత చేయబడుచుండెను" (అపొ.కా. 5:12). "అంతకు ముందు వారిలో ఎవని మీదను ఆయన దిగి యుండ లేదు. వారు (అపొస్తలులు) వచ్చివారు పరిశుద్ధాత్మ పొందవలెనని వారికొరకు ప్రార్ధన చేసిరి" (అపొ.కా. 8:15-16).

దీనిని బట్టి పరిశుద్ధాత్ముడు అద్భుతరీతిగా పనిచేసేకాలము మొదటి శతాబ్ధముకే పరిమితము చేయబడినది. అది సంఘము యొక్క బాల్యదశ మరియు లేఖనములు వ్రాయబడుచు పరిశుద్ధాత్మ యొక్క అద్భుత క్రియల వలన స్థిరపరచబడుచుయున్న కాలము (మార్కు 16:20).

**నేడు ప్రజలు బాప్తిస్మము పొందినప్పుడు యేమి పొందుదురు ?**

**జవాబు:** మనం ప్రభువుకులోబడినప్పుడు పరిశుద్ధాత్మయను వరమును పొందుదుము దేవుని ఆత్మమనలో నివసించుచు మనకు ఆత్మీయజీవమునునుగ్రహించును. దానిలో అద్భుతశక్తియేమీ లేదు (అపొ.కా. 2:38; రోమా 8:9- 11).

అద్భుత శక్తిని నేడు మనం ఎందుకు పొందము? లేఖనములు మనకు స్థిరపరచబడి యున్నందున అద్భుతములు ఇంక అవుసరము లేదు. అందు వలన పొందము (మార్కు 16:20; యోహాను 20:30-31). మరియు దేవుని వాక్యము వినుట వలన విశ్వాసము కలుగును, అద్భుతముల ద్వారా కాదు (రోమా10:17). దేవతార్చన చేయు మత ములన్నియు అద్భుతములు చేయు శక్తి తమకున్నందంటారు. అయితే అంత కంటే శ్రేష్టమైన వాక్యము మనకున్నది. దేవుని సంపూర్ణనియమమైన క్రొత్త నిబంధన నేడు మనకున్నది. దాని ద్వారా దేవుని యొద్దకు చేరుదము (1 కొరింథీ 12:31 13:8-10).

- జె.సి. ఛోట్

# ఎవరి విశ్వాసం గొప్పది ?
## (Who has the greatest Faith?)

నీకు తెలిసిన వారిలో ఎవరి విశ్వాసము అందరికన్నా గొప్పది? సాధారణంగా మా బోధకునిది, సంఘ పెద్దలది లేదా కుటుంబానిదియని చాల మంది చెబుతారు. తమ బోధకుడు వారికొరకు ప్రార్థన చేయాలని చాల మంది కోరుదురు. మిగతావారి కంటె అతని ప్రార్థనలో శక్తి యున్నదని వారు తలుస్తారు. పైన చెప్పుకొన్నవారి విశ్వాసము గొప్పదనే మన ఆశాభావము, అయితే మిగతా వారికంటే వారి విశ్వాసము అంతగొప్పదేమి కాదు. ఏలయనగా బైబిలును పఠించి మనం అనుకొనని వారి యొక్క విశ్వాసము చాలసార్లు బలమైనదిగా కనపడును.

ఉదాహరణకు యేసుక్రీస్తు కొందరి విశ్వాసము అల్పమైనదని మూడుసార్లు చెప్పారు. రెండు సందర్భాలలో 12మంది శిష్యులె అల్ప విశ్వాసులైనట్లు కనుగొనగలము (మత్తయి 8:23-27; 16:5-12). మూడవ సందర్భములో నీళ్లమీద నడుచుచున్న పేతురు మనకగుపడ్తాడు (మత్తయి 14:22-36). యిది ఆశ్చర్యము, ఏలయనగా ఎవరికైనా బలమైన విశ్వాసము వుంటే వారు వీరే అయ్యుండాలి! వారు అనుదినము యేసును వెంబడించుచు ఆయన చేయుచున్న అద్భుతములను చూస్తూ వచ్చారు. అయితే వారి విశ్వాసము తగురీతిగా అభివృద్ధి జెందలేదు.

సరిగదా యేసు కొందరిని తమ విశ్వాసమును బట్టి మూడు సందర్భాలలో కొనియాడారు. లూకా 7:1-10లో ఒక ఉదాహరణ మనకున్నది. రోమా శతాధిపతి యొకడు యేసునొద్దకు వచ్చి తన దాసుని స్వస్థతను గూర్చి యేసుకు మనవి చేసాడు. యేసు నొద్దకు తాను వచ్చుటకుగాని, యేసు అతని ఇంటికివెళ్లుటకు గాని తాను పాత్రుడను కానని అతడు ఒప్పుకొన్నాడు. ఇశ్రాయేలులో సయితము అంత గొప్ప విశ్వాసాన్ని తాను కనుగొనలేదని యేసు చెప్పారు (లూకా 7:9).

రెండవ ఉదాహరణ మార్కు 5:25-34లో వ్రాయబడి యున్నది. ఇక్కడ దీర్ఘకాలరోగియై యున్న ఒక యూదురాలు యేసు తన రోగమును బాగుచేయునని విశ్వసించినది. ఆయన శక్తియందు ఎంత బలముగా నమ్మినదంటే తాను యేసు యొక్క వస్త్రపు చెంగును ముట్టిన చాలు బాగుపడుదునను కొనెను. ఆమె అట్లు చేసి స్వస్థత పొందగా ఆమెయొక్క విశ్వాసము ఆమెను

బాగుచేసెనని యేసు చెప్పెను (మార్కు 5:34). ఆమె యొక్క విశ్వాసము గొప్పదని యేసు చెప్పకపోయినా, ఆయన ఆమె యొక్క విశ్వాసమును శ్లాఘించెననుట వాస్తవమే.

మూడవ ఉదాహరణ మత్తయి 15:21-28లో వ్రాయబడి యున్నది. కానానుస్త్రీ యొకతె యేసునొద్దకు వచ్చి దయ్యము పట్టి బాధపడుచున్న తన కుమార్తెను స్వస్థపరచుమని వేడుకొనెను. అందుకాయన ఆమెతో ఒక్క మాట యైనను చెప్పలేదు, గాని ఆమె పట్టు విడువక ప్రార్థింపగా ఆమె కోరిన దీవెనపొందెను. "యేసు అమ్మా నీ విశ్వాసము గొప్పది" అని ఆమెతో చెప్పెను. ఈ మూడు సందర్భములను గమనించుము. రోమా శతాధిపతి, రోగియై యుండి యాదరాలైన కానాను స్త్రీ నిజానికి గొప్ప విశ్వాసానికి మాదిరిగా ఇట్టి వారు కనబడరుగదా.

ఈ రెండు గుంపులను పరికించితే మనం యేమి నేర్చుకోగలము? కొందరితో సహవాసము చేసినంత మాత్రమున బలమైన విశ్వాసము చేకూరదు. శిష్యులే యేసుతో సన్నిహితముగా మెలిగినను అల్ప విశ్వాసులుగా అగుపడుచున్నార. గనుక చాల కాలము నుండి క్రైస్తవుడనైనందున నా విశ్వాసము గొప్పదని మనం ఊహించరాదు. నిజానికి బలమైన విశ్వాసము గలవాడు క్రొత్తగా క్రైస్తవుడయినవాడు కావచ్చును.

రెండవది, మనం నేర్చుకో వలసినది యేమంటే గొప్ప విశ్వాసముతో గొప్ప వినయము కనబడును. శతాధిపతి యేసు నొద్దకు వచ్చుటకు తాను పాత్రుడను కానని తలంచాడు. కానాను స్త్రీ యేసు ఎదుట ఒక కుక్కపిల్ల లాంటిదానని తన్నుతాను తగ్గించుకొన్నది. రోగియైన స్త్రీ, యేసుయొక్క వస్త్రపు చెంగు ముట్టితేచాలనుకొన్నది. యిది ఇలాగుండగా శిష్యులైతే వారిలో ఎవడు దేవుని రాజ్యములో గొప్పవాడో యని తర్కించుకొనుచుండిరి.

దేవుని గొప్ప సేవకులందరు వినయ విధేయతలు గలవారు. ఉదాహరణకు బాప్తిస్మమిచ్చు యోహానును గమనించుము. "స్త్రీలు కనిన వారిలో బాప్తిస్మ మిచ్చు యెహాను కంటె గొప్పవాడు పుట్టలేదని" యేసు చెప్పెను (మత్తయి 11:11). యివి శ్లాఘనీయమైన చాల గొప్ప మాటలు. అయినను యేసును గూర్చి చెబుతు, "ఆయన చెప్పులవారును విప్పుటకైనను నేను యోగ్యుడను కానని" చెప్పెను (యెహాను 1:27). అంతగొప్ప మనుష్యుని నుండి వచ్చిన ఈ మాటలు నిజంగా గొప్పవే. చివరిగా మనం నేర్చుకో వలసిన గొప్ప పాఠం యేమంటే, గొప్ప విశ్వాసములో యేసునందు సంపూర్ణ నమ్మిక ఇమిడి

యున్నది. సంపూర్ణ నమ్మిక అంటే, ఎన్ని అభ్యంతరములు కలిగినను ఆయనకు విధేయులగుటయే. శిష్యులే తరుచు ఈ లోకమువైపు చూస్తూ యుండేవారు. పేతురు యేసువైపు మాని నీటివైపు చూచేవరకు నీళ్లమీద నడువగలిగాడు. యేసునందు సంపూర్ణ నమ్మిక కోల్పోయాడు. మునిగి పోయాడు. అయితే దేవుడు మనలను రక్షించును, రక్షించ గలడుయని యేసు నిరూపించారు. దానిని మనం నిజంగా నమ్ముచున్నామా ? లేక పోతే మనది అల్ప విశ్వాసమే (మత్తయి 6:30).

నిరుత్సాహ ఘడియలలో కూడ మనం యేసునందు విశ్వాసముంచాలి. మనందరికి అట్టి ఘడియలు సంభవిస్తాయి. గొప్ప విశ్వాసము వలన ఎట్టి అవాంతరాలనైనా అధిగమించగలము. రక్తస్రావములో బాధ పడుచున్న స్త్రీ గొప్ప జనసమూహములోనుండి సయితము యేసు వస్త్రపు చెంగును ముట్టుకొని గొప్ప విశ్వాసము వలన స్వస్థత పొందినది. అయితే గొప్ప జనసమూహమున్నదని తలంచి ఎంత మంది వెనుకకు పోయారో గదా!

కానాను స్త్రీ తాను అన్యురాలనైనందున యేసు ఆమెను పట్టించుకోవడం లేదను కొనినను తన పట్టు విడువలేదు. యేసు యొక్క మాటలను బట్టి ఆమె సులభముగా అభ్యంతరపడి యుండేది, గాని తాను ఆశించిన దీవెన పొందకుండా పోయేది. ఎవరోఏదో అన్నారని అభ్యంతరపడి కొందరు ఆరాధనకురాకుండా పోతారు. అవి చాల స్వల్పముగాని, వారికి ఘోరంగా కనబడ్డాయి. క్రీస్తు శరీరము నుండి తమ్మును తాము వేరై పోయినందున అనేక దీవెనల నుండి తమకు తాము వారు వేరైపోవుదురు, చివరికి పరలోకములో నిత్యగృహాన్ని కోల్పోదురు. గొప్ప విశ్వాసము గలవారు దేవునిని, ఆయన కుటుంబమును విడిచిపెట్టరు. మనము కూడ విడిచి పెట్టకూడదు. క్రీస్తుకు నమ్మకముగా యుండుటకు ఎవరెన్ని మాటలు చెప్పినా మనం నిరుత్సాహ పడ కూడదు.

నీ విశ్వాసము ఎంత గొప్పది? నీవు గొప్ప విశ్వాసము గలవాడవు కాగలవు. ఎన్ని అభ్యంతరములు కలిగినా, నీవు విశ్వాసములో బలవంతుడవగుదువు గాక ! (2 థెస్స 1:3).

–జెర్రీ బేట్స్

# నేను వారి మధ్య నుందును
(There Am I in their midst)

"ఎక్కడ ఇద్దరు ముగ్గురు నానామమున కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని" యేసు చెప్పెను (మత్తయి 18:20). యిది గొప్ప ఆదరణకరమైన హెచ్చరిక. గొప్పతలంపు. యేసు అందరి మధ్య వుండరు. "క్రీస్తు బోధయందు నిలిచి యుండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు" (2 యోహాను :9).

క్రీస్తునందున్న వారికిక సమస్తాశీర్వాదములు వున్నాయి (ఎఫెసీ 1:3). ఆయాశీర్వాదములలో రక్షణ క్రీస్తునందున్నది (2 తిమో 2:10). నమ్మిబాప్తిస్మము పొందిన వాడు క్రీస్తులో ప్రవేశించును (గలతీ 3: 26,27), తదుపరి మనం ఆయనలో నడువాలి (కొలస్స 2:6). మరియు ఆయన వెలుగులో యున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల యేసు రక్తము మనలను పవిత్రులనుగా చేయును (1యోహాను 1:7). యేసు మనతో యుండాలంటే ఇవన్నీ అవుసరము.

**కూడుకొనాలి:**

"ఎక్కడ ఇద్దరు ముగ్గురు నా నామము కూడియుందురో" అనే మాటలలో కూడుకొనుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి చెప్పబడినది. ఒకడు ఏకాంతముగా ఆరాధించ వచ్చును గాని అతడు సంఘములో కూడుకొనకుండా ఆరాధించలేడు, మరియు సంఘారాధనలు వ్యక్తిగత ఆరాధనను బహిష్కరించవు.

ఇక్కడ మనం గమనించవలసిన సంగతి ఏమంటే సంఘముతో కలసి ఆరాధించినా ప్రతివాడు వ్యక్తిగతముగానే ఆరాధించును. సంఘముతో కలిసి చేయు వ్యక్తిగత ఆరాధన దేవునికి అంగీకారమగును. ఉదాహరణకు ఆరాధనలో అందరు కలిసిపాటలు పాడినా, ప్రతివాడు వ్యక్తి గతముగానే పాడును.

హెబ్రీ పత్రికక లేఖకుడు ఇట్లు చెప్పుచున్నాడు: "కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక ఒకనినొకడు హెచ్చరించుచు ఆదినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగున చేయుచు ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:24-25). గొప్ప హింస, బానిసత్వము, బాధలు ప్రబలియున్న ఆరోజు

లలో కూడ సమాజముగా కూడుకొనుట మానకూడదని క్రైస్తవులు హెచ్చరింపబడిరి. అట్లయినప్పుడు అన్నీ సుఖముగా మనకు జరుగుచున్న ఈ రోజులలో మనం సమాజముగా కూడుకొనుటకు మరింత ఎక్కువ శ్రద్ధ వహించాలి గదా!

**యేసు నామమున :**

"ఇద్దరు ముగ్గురు ఎక్కడ నానామమును కూడియుందురో" యని యేసు చెప్పారు. ఆయన నామమున మనం చేయవలసిన అనేక సంగతులు మనకు చెప్పబడ్డాయి. ఆయన నామమున బాప్తిస్మము పొందాలి, ప్రార్థించాలి, పాటలు పాడాలి, కృతజ్ఞత చెల్లించాలి మొదలగునవి. "మరియు మాటచేతగాని క్రియచేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృత జ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరట చేయుడి" (కొలస్స 3:17).

యేసు నామమున చేయడం అంటే అర్థం యేమిటి? అంటే యేసు యొక్క అధికారము చొప్పున అని అర్థం. గనుక ఇద్దరు ముగ్గురు ఎక్కడ నానామమున కూడియుందురోయని యేసు చెప్పినప్పుడు, నా అధికారము చొప్పున ఇద్దరు ముగ్గురు ఎక్కడ కూడియున్నను అని ఆయన యొక్క అభిప్రాయము. 'యేసు నామమున' అనే పదములకు మనం అర్థం గ్రహించినట్లయితే మిగతా లేఖన భాగములు మనకు తేలికగా అర్థమగును. మార్కు 9:38లో "యోహాను–బోధకుడా, ఒకడు నీ పేరట దయ్యములు వెళ్ళగొట్టుట చూచితిమి; వాడు మనలను వెంబడించువాడుకాడు గనుక వానిని ఆటంకపరిచితి మని చెప్పెను". అందుకు యేసు వానిని ఆటంకపరచకుడి, మనకు విరోధికానివాడు మన పక్షముననున్నవాడేయని చెప్పెను. యేసు యొక్క అధికారము చొప్పున చేయువారి విషయములో మాత్రమే ఈ సూత్రము వర్తించును.

**నేను వారి మధ్యనుందును :**

యిదొక గొప్ప వాగ్దానము. మనం ఆరాధనకు కూడుకొనునప్పుడు యేసు అక్కడ యున్నారంటే మనకు గొప్ప ఆనందము కాదా? ఆయన భౌతికముగా కాదుగాని ఆత్మీయముగా యుంటారు. ప్రతిబహిరంగ సభలోనుగాక, ఆయన నామమున జరిగే ప్రతి సభలోను కూటములోను యుంటారు.

ఆయన ఉనికిని గూర్చి మనం ఎరిగియుండుట లేదని నా యభిప్రాయము. నీవు ఆలయములో ప్రవేశించునపుడెల్లా యేసు నీతో కూడ వచ్చి నీ ప్రక్కన కనబడేలాగున కూర్చున్నారనుకో, నీకెట్లుంటాది? పాటలు పాడుచున్నప్పుడు ఆయన నీ ప్రక్కనే యుంటే పాడుదువా? ప్రార్థన సమయంలో ఆయన నీ దగ్గరయుంటే ఏవేవో కలలు కందువా? బోధించే

టప్పుడు? నీవు నిద్రలోకి జారిపోతావా? ప్రభురాత్రి భోజన సమయంలో మధ్యాహ్న భోజనం గూర్చి ఆలోచిస్తావా? యేసునీ ప్రక్కనే కూర్చుంటే ఎక్కువ కానుక యిస్తావా? ఆరాధన అనంతరం యేసు నీతో కూడ బయటికి నడిచి వస్తే మిగతావారిని పలకరించకుండా త్వరగా వెళ్లిపోతావా?

నిజానికి నీవేమి చేస్తావు? నీవాయనను చూడలేవు, గాని ఆయన నిన్ను చూచుచున్నారు. ఆయన అక్కడే, నీ ప్రక్కనే యున్నారు, ఏలయనగా "ఇద్దరు ముగ్గురు ఎక్కడ నానామమున కూడి యుందురో అక్కడ నేరు వారిమధ్య నుందునని" ఆయనే చెప్పారుగాదా! (మత్తయి 18:20).

– జె.ఎ. తోరన్టన్

## ప్రభువు దినాన్ని నీవు ఎట్లు పరిగణించుచున్నావు ?
(Treatment of the Lord's Day)

ఇదొక చిన్నకథ: బాలుడొకడు మంచిరైతు యొక్క మామిడి తోటకు వెళ్ళి ఆతోటలోని పండ్లను గూర్చి ఆశపడుచు దానిని చూస్తు యున్నాడు. ఆతోటలో బాగుగా పండిన మధురమైన పండ్లను అతడు చూస్తూయుండగా ఆతోట యజమాని బాలుని కండ్లలో ఆశను చూచి, వానిని ప్రేమించి ఆ చెట్టు కున్న ఆరు పండ్లను కోసి వానికిచ్చాడు. ఆబాలుడు వాటిని తీసికొని వెంటనే వెళ్లిపోయాడుగాని యజమానికి కృతజ్ఞత చెప్పలేదు, గాని అతడు మరలా వచ్చి ఆ చెట్టుకున్న ఏడవ పండును కూడ కోసికొని, దొంగిలించి వెళ్లి పోయాడు.

ఈ బాలుడస్సలు మంచివాడు కాదు, మంచిపని చేయలేదని మనం అనుకొంటాము. అతడా యజమానికి కనీసము కృతజ్ఞత చెప్పలేదు, సరిగదా ఏడవపండును కూడ దొంగిలించాడు. అయితే వేలకొలది, లక్షలకొలదీ స్త్రీ పురుషులు నేడు చేయుచున్న పనియిదే! వారు దేవుడిచ్చిన ఆరు దినములను తమ స్వార్థప్రయోజనాల కొరకు వాడుకొంటారు. ప్రయోజనాల కొరకు వాడుకొంటారు. ప్రభువుకు కనీసం కృతజ్ఞత కూడ చెల్లించరు. సరిగదా ప్రభువుదినము వచ్చే సరికి దేవుని నారాధించుటమాని, దానిని కూడ తమకొరకే వాడుకొంటారు.

"ఆ రోజు ఒక్కటే మాకు సెలవు".
"నేను చాల అలసి సోయాను, ఆ రోజుననే

నేను కొంత విశ్రాంతి తీసికొంటాను" అని వారు నానావిధసాకులు చెబుతారు.

అయితే ప్రభువు దినము ప్రభువుది, మనదికాదు. మనకున్న రోజు అదొక్కటే కాదు. ఆలోచనా పరులైన ప్రజలు ఎందుకు అంత స్వార్థపరులవుతారు? ప్రజలు ఆ రోజంతా నిద్రపోతారు, టి.వి. చూస్తూ యుంటారు ఆటలాడతారు, గాని దేవుని ప్రజలతో కూడి ఆరాధన చేయుటకురారు ఎందువలన? వారు ప్రభువు దినమును దొంగిలించుట లేదా? "కొందరు మానుకొను చున్నట్టుగా మీరు సమాజముగా కూడుట మాన వద్దు" (హెబ్రీ 10: 25).

– రేమండ్ కెల్సీ

## ఒక్క మాటలో యున్న శక్తి
(The Power of One Word)

1517లో మార్టిన్ లూథర్ కేథలిక్కు సంఘమునుండి విడిపోయినప్పుడు వేరొక సంఘాన్ని స్థాపించాలని అతడెన్నడు కోరుకోలేదు. విశ్వాసభ్రష్టత్వములో పరిపోయిన కేథలిక్కు సంఘాన్ని సవరించి, లేఖనములలో ప్రకాశించుచున్న సంఘముగా దాన్ని తీర్చిదిద్దాలని అతడు ప్రగాఢంగా కాంక్షించాడు.

పోపు యొక్క ఆధిపత్యాన్ని, సంఘ కౌన్సిళ్లను అతడు నిరాకరించాడు. అవి ఒకదాని కొకటి పొసగనివి యని అతడు చెప్పినప్పుడు పోపులియో X అతనిని బహిష్కరించెను. జర్మనీలో వోర్మ్స్ అను ఊరిలో అతడు విచారించ బడినపుడు తాను చెప్పినదేమైనా లేఖన విరుద్ధము కానిదైతే దానిని ఉపసంహరించు కొనడానికి నిరాకరించాడు. జర్మనీ చక్రవర్తియగు చార్ల్స్ V అనునతడు లూథరును నిషేధించినప్పుడు అతని మిత్రుడగు ఫ్రెడరిక్ ఎలెక్టర్ అతనిని పదిమాసములు దాచి యుంచాడు. ఆకాలములో లూథరు క్రొత్త నిబంధన ను జర్మన్ భాషలోనికి తర్జుమా చేసాడు. అది చాల గంభీరమైన పని. దానివలన జర్మన్‌భాష ప్రసిద్ధి కెక్కుటయే గాక ఆ దేశమునకు మత స్వాతంత్ర్యము లభ్యమయ్యింది.

క్రియలు మూలముననే రక్షణ యనే సిద్ధాంతము అతనికి ఎంత హేయమైనదంటే అతడు దానికి భిన్నము గాయున్న విశ్వాసము వలన మాత్రమే రక్షణయని ప్రకటించాడు.

ఒకడు క్రియలేమి చేయనక్కర్లేదు గాని విశ్వాసము వలన మాత్రమే రక్షింపబడునని అతడు ప్రకటించాడు, థియోలజీలో డాక్టరేట్ చదివిన లూధరు చాల ప్రజ్ఞగల విధ్వాంసుడు. గాని విశ్వాసము వలన మాత్రమే రక్షణయను సిద్ధాంతము అతని ఆలోచనలనంతటిని ఆవరించుకొని యుండెను.

రోమా 3:28 వచ్చుసరికి అది "కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసము వలన మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము" అని చెప్పుచుండగా లూధరు "విశ్వాసము వలన **మాత్రమే**" యను మాటలను అందుచేర్చాడు. అయితే అతని సిద్ధాంతము యాకోబు 2:24ను నేరుగా వ్యతిరేకించుచున్నదని ఒకరు గమనించారు. "మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రమే గాక క్రియల మూలముననను నీతిమంతుడని యెంచ బడునని మీరు దీని వలన గ్రహించితిరి" యని అది చెప్పుచున్నది దీనివలన ఇబ్బందిలో పడిన లూధరు యాకోబు పత్రిక అంతయు 'గడ్డిపరక పత్రిక (epistle of straw) యని దానిని నిరాకరించాడు.

దేవుని వాక్యముకు కలిపిన ఒక్కమాటతో ఎంత తేడా వచ్చేసిందో! సదుద్దేశ్యంతోనే కలిపినా ఆ ఒక్క మాటలో ఎంత గందరగోళం వచ్చేసిందో! దేవుని వాక్యానికి మనం కలుపనూ కూడదు, చేర్చను కూడదు. ఒక్క మాటకూడ కలుపకూడదు. దానిని దేవుడు నిషేదించారు.

లూధరు చేసిన తర్జుమాను మనం అనుసరించిన యెడల అది మారుమనస్సును, ఒప్పుకోలును, బాప్తిస్మమును, కానుకలను ప్రార్థనను, పతనమును, హాజరగుటను, ప్రభురాత్రి భోజనమును బయటకు నెట్టేయ వచ్చును. మరియు క్రొత్త నిబంధన యిచ్చు ఆజ్ఞలు యేమీ నెరవేర్చకుండగానే రక్షింపబడ వచ్చును. ఒక్క మాటను చేర్చుటవలన కలిగిన విపత్తుయిది.

విశ్వాసము ద్వారా రక్షణ కలుగునని అనేక వచనములు చెప్పుచు న్నవి. విశ్వాసము వలన మాత్రమే రక్షణ కలుగునని చెప్పేలేఖనము యేదీలేదు. ఒక్క మాటలో ఎంత తేడా యున్నదో! పది ఆజ్ఞలకు ఏదో ఒక్క మాట కలిపితే యేమగునో ఆలోచించుము! హవ్వతో సాతానుడు చెప్పిన ఒక్కమాట వలన ఎంత తేడా వచ్చినదో! అందువలననే దేవుని వాక్యాన్ని మనం అటు ఇటు మార్చకూడదు. బైబిలు చెప్పుదానిని మనం అనుసరిద్దాం.

– ఆవెన్ కాన్‌గ్రోవ్

## దేవునికి లోబడుడి
(Obey the Lord)

వ్యక్తిగత సువార్త సేవ చేయుటలో వెనుకబడు క్రైస్తవులు చాలసాకులు చెపుతారు. వారు క్రొత్తవారిని బైబిలు స్టడీకి తీసికొనిరాలేరు. మాకు సాధ్యమవడం లేదని వారు చెబుతారు. బహుశా వారు కాని ప్రదేశములలో క్రొత్త వారిని వెదుకుచున్నారు.

సరియైన సమయంలో సరియైన రీతిగా వెదికినట్లయితే వారు విజయాన్ని సాధించగలరు. మిత్రులు, తోటిపనివారు, మానసికంగా కృంగినవారు దేవుని సన్నిధికి వచ్చుటకు సిద్ధపడగలరు. అట్టివారు మనకు తేలికగా దొరుకుదురు. క్రైస్తవ కుటుంబములలో యున్నవారు కూడ సువార్తకు లోబడు వారిలో కొందరుందురు. సంఘమునకు హాజరగు విజిటర్లు కూడ సువార్తకు లోబడుటకు మనస్కరింతురు. వారితో మనం కొంత సమయం వెచ్చించి బైబిలు స్టడీ చేయాలి. నశించిన ఆత్మలను సంపాదించుట కష్టతరమైన పనియేగాని దానివలన కలుగు బహుమానము ఘనమైనది. యితరులు సువార్తకు లోబడుటకు నీవు సహాయపడగలవు. దీనిని గూర్చి ఆలోచించుము. యితరులు క్రీస్తుతో నిత్యము జీవించునట్లు నీవు వారికి సహాయపడగలవు. దీనికంటె ప్రాముఖ్యమైన పని ఇంకోటి యేదీలేదు.

నశించిన ఆత్మలను రక్షించే పనియే బహుశా నీవు ఎక్కువ ప్రేమించే పని కాగలదు. నీవు బోధించినవారు క్రీస్తునొద్దకు వచ్చి ఆయన సువార్తకు లోబడి., బాప్తిస్మము పొందితే అది నీకెంతసంతోషము!

సువార్తను చాటుటకు దేవుడు మంటి ఘటములైన మనలను ఎంచుకొన్నారని జ్ఞాపకముంచుకోవాలి. దానిని ఈ లోకానికి బోధించే బాధ్యత మనం కలిగి యున్నాము (మత్తయి 28:19,20; మార్కు 16:15-16). మనం దేవునికి ఇష్టులముగా యుండాలంటే, ఆయన పనీలో నిమగ్నులమై యుండాలి.

– డేల్ గ్రిసమ్

**సత్యవాణి T.V. కార్యక్రమములను**
**ప్రతి బుధవారము సాయంత్రం 6:30 గంటలకు**
**రక్షణ ఛానల్ లోను, శనివారం ఉదయం 8 గంటలకు ఆరాధన ఛానల్ లోను, మరియు ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు శుభవార్త ఛానల్‌లోను చూడండి.**

మద్యాహ్నము వేళ స్త్రీల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడెను. అందు సోదరి బోనీ రష్మోర్ గారు స్త్రీలకు బోధించగా కబిత గూటం, ఎలిపే సువార్త గార్లు తెలుగున కనువదించిరి. ఈ సంవత్సరం మున్నెన్నడు లేనంత మంది హాజరుకాగా **సత్యవాణి** ప్రాంగణము ప్రజలతో నిండిపోయెను. వచ్చిన వారందరికి మంచి భోజనం, వసతులు ఏర్పాటు చేయబడెను. మొదటి రోజున ఒక్కొక్కరు 20/- రూ॥లు చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించగా నాలుగు దినములు రుచిగల, శుచియైన భోజనపానములు వారికి సరాఫరా చేయబడెను. మూడవ దినపు రాత్రి కూటమునకు స్థానిక M.L.A. ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి గారు హాజరై రిక్కీగారిని, స్థానిక క్రీస్తు సంఘమును అభినందించిరి. రిక్కీగారు శతవిధాల ప్రయాసపడి అనేకవ్యయ ప్రయాసలకోర్చి లెక్చర్‌షిప్‌ను జయప్రదముగా నిర్వహించిరి. స్థానిక క్రీస్తు సంఘము ఖర్చుల నిమిత్తమై ధారాళముగా కానుకలిచ్చిరి: దేవుడు ఘనపరచబడెను.

**సత్యవాణి T.V. కార్యక్రమములను**

**ప్రతి బుధవారము సాయంత్రం 6:30 గంటలకు**

**రక్షణ ఛానల్ లోను, శనివారం ఉదయం 8 గంటలకు ఆరాధన ఛానల్ లోను, మరియు ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు శుభవార్త ఛానల్‌లోను చూడండి.**

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకోనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

## మీ కొరకు గొప్ప సదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500 రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్ విద్యార్థులకు, బోధకులకు,తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.


# Satya Vani

**#7-9-35, Sambamurty Street,**

**Kakinada - 533 004. Ph: 0884- 2363722**



**RNI Regd. No. 69973/98**
**Postal Regd. No. VM/KD/02/2009-11**


To

From:

**SATYA VAKKU**

**P.O. Box 80, Kakinada - 533 001**


Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 0